www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా. తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 25 | 28-03-2022 | పుటలు : 4

# జాతీయ సంస్కృతి మహోత్సవం విజయవంతం







అత్యంత ప్రాచీనమైన భారతీయ సంస్కృతి సాహిత్యాలను ప్రతిబింబిస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సంస్కృతి మహోత్సవం విజయవంతమైందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సంస్కృతి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలు విద్యార్థులు భారతదేశ సంస్కృతిని ప్రతిబింబిస్తూ నిర్వహించిన నృత్య ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గోదావరి జిల్లాల విశేషాల చిత్రమాలిక, కడియం నర్సరీలు, గిరిజన ఉత్పత్తులు, ఆత్రేయపురం పూతరేకులు, తాపేశ్వరం కాజా, గంగిరెద్దులు, ఎడ్లబండ్లు వంటి ప్రదర్శనలతో విశ్వవిద్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన జాతీయ సంస్కృతి మహోత్సవ సభను వీసీ మరియు సాహిత్య ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అత్యంత ప్రాచీనంగానే మనకు తెలుగులో మౌఖిక సాహిత్యం ఉందని, లిఖిత సాహిత్యం అయితే మాత్రం నన్నయ్య రచించిన మహాభారతం మొదటి ఆధారమని, అందుకే నన్నయను ఆదికవి అంటున్నామన్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతాలైన ఉభయగోదావరి జిల్లాల సంస్కృతి చాలా విశేషమైనదన్నారు. సస్యశ్యామలమైన ప్రాంతం, పచ్చని పంట పొలాల మధ్య నిర్మల హృదయంతో అసలైన మనుషుల చరిత్ర అని కొనియాడారు. వారసత్వం విషయానికొస్తే ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు, పండుగలు, వస్త్రధారణ, భాష, గోదావరి జిల్లా మనుషుల వెటకారం, మర్యాదలు, వీరాభిమానం... ఇటువంటి వాటికి గోదావరి జిల్లాలు పెట్టింది పేరని చెప్పారు. రాజరాజ నరేంద్రుడు పట్టాభిషిక్తుడై 2022 ఆగస్టు 22వ తేదీకి వెయ్యి సంవత్సరాలు అవుతోంది కాబట్టి సహస్రాబ్ది ఉత్స వాలు జరుపుకునే తరుణంలోకి మనం వెళుతున్నామని తెలిపారు. కవులు, రచయితలు, జానపద కళారూపాలు, ప్రదర్శక కళలు, నాటకాలు, సంగీతం, నాట్యం, సినిమారంగం, నటులు, దర్శకులు, నిర్మాతలు... చాలామంది గోదావరి జిల్లాలకు చెందిన వారేనని. సినిమా కెమెరాల్లో బంధించి తెరకెక్కించే అందమైన దృశ్యాలు గోదావరి జిల్లాలకు సొంతమని గుర్తుచేసారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని విద్యార్థులు ఎంతో అందంగా రంగవల్లికలతో అలంకరించారని విద్యార్థులను ప్రసంసించారు. తెలుగు వారి పాటలు, ఆటలు, మాటలు, వంటలు మధురాతి

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మధురమైనవన్నారు. జాతీయ సంస్కృతి మహోత్సవాలలో పాల్గొని విజయవంతం చేసిన అతిథులందరికీ అభినందనలు తెలిపారు. ఎం.పి. మార్గాని భరత్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న డైనమిక్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొక్కా జగన్నాథరావు అని కొనియాడారు. దేశంలోను, రాష్ట్రంలోను మంచి పరిపాలన అందుతుందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని చెప్పారు. చదుకున్న విద్యార్థులు రాజకీయల్లోకి రావాలని అప్పుడే సమాజంలో మార్పులు వస్తాయని తెలిపారు. అవినీతి రహిత సమాజంగా ఉన్నప్పుడు ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ఎదుర్కొనే శక్తి ఏ దేశానికి లేదన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ జాతీయ సంస్కృతి మహోత్సవాలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదికగా నిలవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వివిధ జాతులు, సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన భారతదేశంలో ఎన్నో విశేషాలు ఉన్నాయని తెలిపారు. భారతీయ సంస్కృతిని భావి తరాలకు అందిచాల్సిన బాధ్యత నేటి తరాలకు ఉందని ఇటువంటి కార్యక్రమాలు సంస్కృతికి చక్కని వేదికలని తెలియజేసారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ ఆంగ్లభాష అవసరమే కానీ మాతృభాషను మర్చిపోకూడదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో ప్రపంచ దేశాలకు భారతదేశం తలమానికమైందన్నారు. జాతీయ సంపద పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయలన్నారు. భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ అమిత్ ప్రసాద్ శార్ భాయ్, డెట్కరెక్టర్ పి.దీపిక లు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎంతో ఘనంగా జాతీయ సాంస్కృతిక మహోత్సవాన్ని నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలియజేసారు. మన సంస్కృతిని మనం పరిరక్షించుకుంటూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎర్రాప్రగడ రామకృష్ణ రచించిన గోదావరి గలగలలు పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. తరువాత నన్నయ కవితా వైభవం అనే అంశంపై ఆచార్య శలాక



రఘునాథశర్మ, రాజరాజనరేంద్రుని కాలం నాటి భాష స్థితిగతులపై ఆచార్య పర్వతనేని సుబ్బారావు, గోదావరి మండలం సాంస్కృతిక వికాసం అంశంపై డా.రెంటాల శ్రీవెంకటేశ్వరరావు లు ఉపన్యసించారు. గోదావరి ఔనత్యాన్ని తెలియజేస్తూ విశ్వవిద్యాలయ ప్రాంగణ విద్యార్థుల ప్రదర్శన, జాతీయ సమైక్యాన్ని ప్రతిబింబిస్తూ ఏలూరు సెయింట్ థెరిస్సా కళాశాల విద్యార్థుల ప్రదర్శన, జానపద సంస్కృతిపై ఆదిత్య విద్యార్థుల ప్రదర్శన, దింసా ట్రైబల్ డాన్స్ లు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. అనంతరం సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, మెగా రంగోళిలు, సంప్రదాయ వస్త్రధారణ,క్విజ్ వంటి పోటీలలో విజేతలకు వీసీ బహుమతులను అందజేసారు.అనంతరం బొటానికల్ గార్డెన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరెంట్ల బుచ్చియ చౌదరి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, డా.తలారివాసు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం



## గోదావరి సంస్కృతి

విభిన్న భౌగోళిక స్వరూపాల సమాహారం తూర్పుగోదావరి.ఒక ప్రక్క తూర్పు కనుమలు, అరణ్య ప్రాంతం, గోదావరి డెల్టా త్రివేణి సంగమం. కొండలు,అడవులు, నదులతో కూడిన విశాలమైన సముద్రతీరాలు. శాతవాహనుల దగ్గర్నుండి మొగలాయిల వరకు ఎన్నో రాజవంశాలు పరిపాలించిన నేల.అందుకనే ఇది విభిన్న జీవన సంస్కృతి సౌరభాలతో విలసిల్లుతోంది.

ప్రకృతి ప్రసాదించిన అద్భుత వరం నది. నది అంటే కేవలం నీరు మాత్రమే కాదు. నది అంటే ఒక జీవన విధానం.నది నీటి పొరల్లో మానవ వికాస నాగరికత నిక్షిప్తమై ఉంది.నాసికా త్రయంబకం నుంచి తూర్పు ప్రాంతాల్లోకి ప్రవేశించి శాఖోపశాఖలుగా సంగమ స్రవంతిగా గోదావరి ప్రవహించి ఈ జిల్లాలను సస్యశ్యామలం చేస్తూ తిరిగి బంగాళాఖాతంలో కలుస్తోంది.ఈ గౌతమి తీరంలోనే నన్నయ మహాకవి ఆంధ్రమహా భారతాన్ని రచించారు. సినీ దర్శకులు ప్రకృతిని తమ కెమెరాల్లో బంధించి పాపికొండలు,గోదావరి అందాల్ని అద్భుతంగా తెరకెక్కించారు.

పట్టిసం పరమశివుడు, గండి పోచమ్మ, దేవీపట్నం చౌడేశ్వర స్వామి, పేరంటాలపల్లి విశ్వేశ్వరుడు,వేదంలా ఘోషించే గోదావరి తీరాన రాజమహేంద్రిలో మార్కండేయస్వామి,ఇస్కాన్ లో హరేకృష్ణ మహామంత్ర సంకీర్తనోద్యమం ఆధ్యాత్మిక శోభకు తార్కాణాలు. శ్రీనాథుడు వర్ణించిన ముళ్లగూరమ్మ నాటి నగరదేవత.

వీరేశలింగం,వడ్డాది సుబ్బారాయుడు గార్ల పేరిట ఏర్పడిన రెండు గ్రంథాలయాలు ప్రసిద్ధమైన గౌతమి గ్రంథాలయంగా ఏర్పడి పేరొందింది.నేదునూరి గంగాధరం జానపద విజ్ఞాన కృషి, రాళ్ళబండి మ్యూజియం, కందుకూరి స్మృతిచిహ్నాలు, శ్రీపాద, చిలకమర్తి, మధునాపంతుల రచనలు, బీడుభూముల్ని సస్యశ్యామలం చేసిన కాటన్ మ్యూజియం మనకు దర్శనమిస్తాయి.

మట్టిలో మహత్తును,గమ్మత్తును కడియపులంక పూలవనాల్లో చూడొచ్చు. అక్కడ గడ్డి మొక్క కూడా సౌందర్య దృశ్యమే. మారేడుమిల్లిలో విరబూసిన ప్రకృతి జలపాతాల ఆకృతి, ఉప్పాడ జాంధానీ, కాకినాడ కలెక్టరేట్, కోరంగి అభయారణ్యం,యానాం మౌంట్ ఆఫ్ మెర్సీ, రాజ్యాలు అంతరించినా చెక్కుచెదరని రామచంద్రపురం కోట, ఎటు చూసినా కనిపించే కోనసీమ ఆకుపచ్చ తివాచీ.కాసేపు వశిష్ఠ తీరాన దిండి రిసార్ట్స్ లోనో, ఓడలరేవు వైనతేయ నదీపాయల సాగర సంగమంలోనో సేదతీరాల్సిందే.

అయినవిల్లి, ముక్తేశ్వరం, ఆదుర్రు, అప్పనపల్లి, అంతర్వేది, మందపల్లి, కోరుకొండ, తంటికొండ, ర్యాలీ, వాడపల్లి, బిక్కవోలు, మామిడాడ, దక్షారామం, కోటిపల్లి, సామర్లకోట, పెద్దాపురం, సర్పవరం,పిఠాపురం, అన్నవరం, తలుపులమ్మలోవ... ఇవన్నీ ఆధ్యాత్మిక క్షేత్రాలు.

యాత్ర అంటే ప్రయాణం మాత్రమే కాదు. మనలోకి మనం వెళ్లే ప్రవాహం... అంటారు 'యాత్ర' పుస్తకాన్ని తయారుచేసిన శ్రీ శివన్నారాయణరెడ్డి. ఆ ప్రవాహంలో రుచికరమైన వంటకాలు తాపేశ్వరం కాజా, ఆత్రేయపురం పూతరేకులు, కోటయ్య కాజా, సర్పవరం మామిడి తాండ్ర, అంబాజీపేట పొట్టిక్కలు, కోనసీమ కొబ్బరిబొండాలు, అన్నవరం ప్రసాదం,అమలాపురం సోంపాపిడి, నగరం గరాజీలు... మీకేం కావాలనిపిస్తే అవి. ఇవికాదనుకుంటే పులస పులుసు,ముంత బిర్యాని, బొంగు చికెన్.

సంప్రదాయాల శోభతో జగ్గన్నతోట ప్రభలు,మమతల కోవెల లాంటి మండువా లోగిళ్ళు, అమ్మవారి జాతర్లలో గరగ నృత్యాలు, తెలుగువారి వేదం చింతలూరు ఆయుర్వేదం, విప్లవ జ్యోతి అల్లూరి విగ్రహాలు... వెరసి తూర్పుగోదావరి సప్తస్వరాలై శోభిల్లే స్వర్గధామం! పశ్చిమ గోదావరితో సఖ్యతనొందిన ఆరామం!!



జాతీయ సంస్కృతి మహోత్సవ జ్యోతిప్రజ్వలనంలో అధికార వర్గం, సాహితీవేత్తలు



విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన మెగా రాంగోళిని తిలకిస్తున్న వీసీ,అధ్యాపకులు.



ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



నన్నయ కవిత్వం,భాష,గోదావరి సంస్కృతిపై ప్రసంగిస్తున్న ఆచార్య శలాక రఘునాథశర్మ,ఆచార్య పర్వతనేని సుబ్బారావు,ఆచార్య రెంటాల శ్రీవేంకటేశ్వరరావు

















ఎర్రాప్రగడ రామకృష్ణ రచించిన 'గోదావరి గలగలలు'గ్రంథావిష్కరణ

# నైపుణ్యాలను పెంచుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**24.03.22** (మీడియాసెల్) ఉపాధ్యాయులు నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్ రాజమండ్రి సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నైపుణ్యాలపై రెండు రోజుల శిక్షణ తరగతులు గురు,శుక్ర వారాల్లో జరిగాయి. సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో అందరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని ఒత్తిళ్ళను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించే విధంగా గురువులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులలో ఔట్ ఆఫ్ బాక్స్ థింకింగ్ గా ఆలోచించే సామర్థ్యాలను గురువులు పెంపొందించాలన్నారు. విద్యార్థులను విద్య, విజ్ఞాన కార్యక్రమాలతో బిజీగా ఉంచాలని చెడు మార్గాలలో పయనించే సమయాన్ని అవకాశాన్ని ఇవ్వకుండా చక్కని వాతావరణంలో విద్యనందించాలన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల భయాందోళనలు పోగొట్టేందుకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలను ఆన్లైన్ ద్వారా అందించామని అన్నారు. రాష్ట్రంలో తొలిసారి పూర్తిస్థాయిలో సైకాలజీ కౌన్సిలింగ్ సెంటర్ ను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసామన్నారు. విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందిన ట్రైనర్స్ మిగిలిన వారికి శిక్షణ అందించి మానసిక సమస్యల నుండి విద్యార్థులను దూరం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా మున్సిపల్ పాఠశాలలకు సైకాలజీ కౌన్సిలింగ్ సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని దీనికి సహకరించిన రాజమహేంద్రవరం కమిషనర్ అభిషిక్త కిషోర్ ను, మున్సిపల్ విద్యా సంస్థలను, సైకాలజీ విభాగాన్ని వీసీ అభినందించారు. మునిసిపల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు విశ్వవిద్యాలయ స్థాయిలో చక్కని శిక్షణను ఏర్పాటు చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, కమిషనర్ అభిషిక్త కిషోర్ మరియు సైకాలజీ విభాగానికి కృతజ్ఞతలు తెలిపారు. నాడు నేడు కార్యక్రమాల ద్వారా రాజమహేంద్రవరంలోని పాఠశాలలు అభివృద్ధి చెందాయని, వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయ సహకారంతో చక్కని కౌన్సిలింగ్ నైపుణ్యాలలో తమ ఉపాధ్యాయులు శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేసారు. తరువాత మున్సిపల్ ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, డా.డి.రవిశంకర్, డా.రూపా సెల్వరాజ్, డా.పి.రాజశేఖర్, డా.ఎన్.నారాయణ, డా.కృష్ణ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నన్నయలో గేట్ ఇంట్రెస్ట్ గ్రూప్ ప్రారంభం

## డ్రీమ్‌స్టెప్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎం.ఓ.యు



అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న అధికారులు

**21.03.22** (మీడియాసెల్) ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో గేట్ ఇంట్రెస్ట్ గ్రూప్ ను ప్రారంభించామని, డ్రీమ్‌స్టెప్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. సోమవారం యూనివర్సిటీ ఈసీ హాల్లో ఆదికవి నన్నయ యూనివర్శిటీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, డ్రీమ్‌స్టెప్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.గేట్ ఇంట్రెస్ట్ గ్రూప్ ను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనార్థం గేట్ ఇంట్రెస్ట్ గ్రూపులు అవసరమని, విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి ఇటువంటి గ్రూపులు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. గేట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు విద్యార్థులందరూ ఎదగాలని సూచించారు. అలాగే డ్రీమ్‌స్టెప్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎంఓయూ కుదుర్చు కున్నామని చెప్పారు. ఐటి రంగంలో సహకార పనిని చేపట్టడానికి మరియు మార్పిడి కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు అధ్యాపకులకు ప్రాజెక్టులలో అవకాశాలు లభిస్తాయన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ను ఇటీవల ప్రగతి పథంలో నడిపిస్తున్నామని, అన్ని కార్యక్రమాలలో అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు చురుగ్గా పాల్గొని మెరుగైన ఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. తరువాత డ్రీమ్‌స్టెప్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ ఎం సునీల్ అవగాహన ఒప్పంద లక్ష్యాలను మరియు దాని అమలు చేయబోయే కార్యకలాపాలను సమర్పించారు. లక్ష్యాలు మరియు కార్యాచరణ ప్రణాళికను మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. హర్ష రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. పెర్సిస్, ఓ.ఎస్.డి.ఆచార్య టేకి ఆచార్య సురేష్ వర్మ,డా. రమణేశ్వరి, ప్రిన్సిపాల్,డా. కెజియా రాణి, విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ క్లబ్ కోఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నన్నయను సందర్శించిన విదేశీ శాస్త్రవేత్తలు



శాస్త్రవేత్తలను అభినందిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణాన్ని విదేశీ శాస్త్రవేత్తలు సందర్శించారు. నెదర్లాండ్స్ కు చెందిన రెసెడా లైఫ్ సైన్సెస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్స్ క్రిస్ పెర్రీ(Chris Perry), డా.హెలా పమిడిపాటి(Dr.Hela Pamidipati) లు యునివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగాన్ని సందర్శించి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నెదర్లాండ్స్ నుండి శాస్త్రవేత్తలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారని, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని డిపార్టమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ తో కలిసి ప్రకృతి సంబంధమైన వనమూలికలు మరియు ఇతర సంక్లిష్టపదార్థలపై పరిశోధనలు చేయడానికి పలు విషయాలను చర్చించామన్నారు. ప్రకృతి సిద్ధమైన చికిత్స విధానం, పర్యావరణహితమైన వ్యవసాయం, పరిశ్రమల ఉత్పత్తుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. క్రిస్ పెర్రి మాట్లాడుతూ ఫైటో కెమిస్ట్రీ అనే విభాగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని దానికి మూలాధారమైన భారతీయ ఆయుర్వేద శాస్త్రం నుండి మనం ఎంతో నేర్చుకోవచ్చునని తెలియజేసారు. ప్రజాహితమైన పరిశోధనలకు చేయడానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సహకారాన్ని అందిస్తుందని వీసీ తెలియజేసారు. స్థానికంగా ఉన్న గిరిజనుల మూలికా వైద్యాన్ని లోతుగా పరిశీలిస్తే ఎన్నో అద్భుతమైన విషయాలు తెలుస్తాయని అన్నారు. శాస్త్రవేత్తలను వీసీ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.నాగేశ్వరరావు, ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, కెమిస్ట్రీ విభాగాధ్యాపకులు డా.కె.దీప్తి, రామకృష్ణ,డా.మురళీకృష్ణ, నాక్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీజీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన వీసీ



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

**21.03.22** (మీడియాసెల్) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షల కేంద్రాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సోమవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల గదులను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో మూడవ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం క్యాంపస్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఆయా విభాగాలలో సుమారు ఆరు వందల మంది పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. పరీక్షలను సమర్థవంతగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చక్కని వాతావరణాన్ని నెలకొల్పాలని నిర్వహకులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా.పి.ఉమామహేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ బస్ షెల్టర్ ప్రారంభించిన వీసీ




బస్సు షెల్టర్ ను ప్రారంభించిన వీసీ జగన్నాథరావు

**25.03.22** (మీడియాసెల్) ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణం జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన యువజన రెడ్ క్రాస్ బస్సు షెల్టర్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు శుక్రవారం ప్రారంభించారు. యువజన రెడ్ క్రాస్ సహకారంతో యూనివర్సిటీలో నిర్మించిన బస్ షెల్టర్ ను శుక్రవారం వీసీ ప్రారంభించారు. తరువాత యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యువజన రెడ్ క్రాస్ మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ వై.డి.రామారావు, వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి హాజరై అవగాహన ఒప్పందం(ఎం.వో.యు) కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు యువజన రెడ్ క్రాస్ సహకారంతో చక్కని బస్ షెల్టర్ ఏర్పాటు అయిందని అన్నారు. రెడ్ క్రాస్ తో విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని తెలిపారు. గోదావరి జిల్లాలో రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలకు, సేవలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సహకరిస్తుందని చెప్పారు. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు, యూనివర్సిటీ క్యాంపస్ లు తమ సహకారాలను అందించాలని తెలియజేసారు. ప్రథమ చికిత్స, శిక్షణ తరగతులు, బ్లడ్ డోనేషన్ ప్రోగ్రామ్స్ వంటి కార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ వై.డి.రామారావు, రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ మహాలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ఇంజనీర్ డా.కె.నూకరత్నం, యూనివర్సిటీ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డా.పడాల రాజశేఖర్,ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు డా.బి.రామ్ గోపాల్, ఇంజనీరింగ్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నన్నయను సందర్శించిన బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్



డైరెక్టర్ ఎ.ఎ.మావో ను అభినందిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణాన్ని బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎ.ఎ.మావో గురువారం సందర్శించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బోటని విభాగాన్ని సందర్శించిన డైరెక్టర్ విద్యార్థులతో పలు సూచనలను అందించారు. బోటని విభాగంలో డైరెక్టర్ మావో విద్యార్థులతో మాట్లాడుతూ వృక్షశాస్త్ర సంబంధిత విద్యార్థులకు ఎన్నో మెరుగైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వృక్షవర్గీకరణ శాస్త్రం, వృక్షశాస్త్రం, ఔషధ వృక్షశాస్త్రాల ప్రాముఖ్యాన్ని వివరించారు.వృక్షశాస్త్రం ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఏ విధంగా పొందవచ్చుననే విషయాలను తెలియజేసారు. బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహించే విధి విధానాలను, కార్యక్రమాలను వివరించారు. వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ వివరించారు. తక్కువ కాలంలోనే విశ్వవిద్యాలయం ఎంతో అభివృద్ధి చెందిందని, ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ. వంటి గుర్తింపులను సాధించిన జగన్నాథరావును అభినందించారు. యూనివర్సిటీలో బోటానికల్ గార్డెన్ ఏర్పాటుకు సహకరిస్తామని తెలియజేసారు. డైరెక్టర్ మావోను వీసీ సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బోటానికల్ సర్వే ఆఫ్ ఇండియా హెడ్ డెక్కన్ రీజినల్ సెంటర్ హైదరాబాద్ సైంటిస్టులు డా.ఎల్.రాసింగం, డా.శంకర్ రావు, డా.ఎ.రవికిరణ్, డా.స్వామి, విశ్వవిద్యాలయ ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.కె.శామ్యూల్ కుమార్, డా.వి.పద్మావతి, డా.ఎల్.ముత్యాలనాయుడు, డా.ఎం.ప్రజ్ఞ పాల్గొన్నారు.



# జాతీయ సంస్కృతి మహోత్సవం



## సాంస్కృతిక కార్యక్రమాల చిత్ర మాలిక






























